క్లుప్తంగా

అక్రమ మొరం తవ్వకాలు.. పొక్లెయిన్ స్వాధీనం



ఐనవోలు : మండలంలోని కొండపర్తి గ్రామ శివారులో అక్రమంగా మొరం తవ్వుతుండగా పోలీసులు హిటాచీ పొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై గుగులోతు వెంకన్న కథనం ప్రకారం.. పోలీసులు తనిఖీ చేస్తుండగా హిటాచీతో మొరం తవ్వుతుండడాన్ని గమనించి వెళ్లారు. డ్రైవర్ వాహనాన్ని వదిలి పరారయ్యాడు. దీంతో పోలీసులు వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మట్టి, మొరం తవ్వడం నేరమని ఎస్సై చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన తప్పవని ఆయన హెచ్చరించారు.

సాజిదా బేగంకు అవార్డు



ఆత్మకూరు : మండల కేంద్రానికి చెందిన సాజిదా బేగంకు వర్ధన్నపేటలో మీడియా అకాడమీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఇసంపెల్లి వేణు, జాన్సన్, ప్రమీల, మహేందర్ ఇంటర్నేషనల్ మదర్ థెరిస్సా అవార్డు అందజేశారు. వేణు, జాన్సన్, ప్రమీల, మహేందర్ మాట్లాడారు. సాజిదా బేగం అందించిన సామాజిక సేవలను గుర్తించి అవార్డు అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సాజిదా బేగం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తనకు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని సామాజిక సేవలు అందజేస్తానని తెలిపారు.

భగవద్గీతపై ప్రచారం



ఆత్మకూరు : మండలంలోని పెంచికలపేట గ్రామంలో త్రైత సిద్ధాంతం–హిందూ జ్ఞానవేదిక–ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం భగవద్గీత ప్రచారం నిర్వహించారు. నిర్వాహకులు భగవద్గీత గ్రంథంపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమాజంలోని హిందువులందరూ భగవద్గీత అధ్యయనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జ్ఞానవేదిక నిర్వాహకులు దేవేంద్ర, పంచాక్షరి, శ్రీనాథ్ శ్రేష్టి, రవీంద్రరెడ్డి, వెంకటాచార్యులు, రాజు, వీరయ్య, ఓంప్రకాశ్, విద్యాధర్, రాకేష్, సుధాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విగ్రహావిష్కరణ

భీమదేవరపల్లి : మండలంలోని గట్లనర్సింగపూర్ గ్రామానికి చెందిన జన్నారపు హన్మయ్య–కమల దంపతుల విగ్రహాలను నేడు (ఆదివారం) రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరిస్తారు. ఈ మేరకు హన్మయ్య–కమల దంపతుల కుటుంబ సభ్యులు మీడియాకు వెల్లడించారు. విగ్రహావిష్కరణకు మంత్రి ఈశ్వర్‌తోపాటు ఎమ్మెల్యే సతీష్‌కుమార్, జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

బీసీ కులాలు సంఘటితం కావాలి

కాజీపేట రూరల్ : బీసీ కులాలన్నీ సంఘటితం కావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ సూచించారు. కొలనుపాకలోని మేరు సంఘం రాష్ట్ర మహాసభకు జిల్లా నుంచి తరలివెళ్లే మేరు సంఘం సభ్యుల వాహనాలను కాజీపేట ఫాతిమానగర్‌లో మేరు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్ల సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో రవికృష్ణ జెండా ఊపి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 136 బీసీ కులాలు సంఘటితమై రాష్ట్రంలో బీసీ రాజ్యాధికారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, నాయకులు తాళ్ల దయానంద్, రాపర్తి సుధాకర్, గట్ల రమేష్, గట్ల నాగేశ్వర్‌రావు, గూడూరు బాలాజీ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మార్గం అనుసరణీయం

హసన్‌పర్తి: సంత్ సేవాలాల్ మహరాజ్ మార్గం అనుసరణీయమని కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ అన్నారు. 56వ డివిజన్ గోపాలపురంలో సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. సేవాలాల్ బంజారా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు సేవాభావాన్ని కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ వీరన్న నాయక్, ప్రధాన కార్యదర్శి దాసునాయక్, ఉపాధ్యక్షుడు రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో వస్తువులు దగ్ధం

కాజీపేట రూరల్: కాజీపేట 47వ డివిజన్ పరిధిలోని ఇంపీరియల్ కాలనీలో గుడిపాటి అశోక్ ఇంటిలో శనివారం షార్ట్ సర్క్యూట్ అయి గృహోపకరణాలు కాలిపోయాయి. ఫ్రిడ్జ్, టీవీ, మంచం, స్లాబ్ రోప్, దుస్తులు కాలిపోయాయి. సుమారు రూ.2 లక్షల 50 వేల విలువైన ఆస్తి నష్టం జరిగిందని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.

వేడుకగా శివపార్వతుల కల్యాణం



పరకాల : కుంకుమేశ్వరాలయంలో భక్తులు



ఎల్కతుర్తి : సూరారంలో..



ధర్మసాగర్‌లో..



ఆత్మకూరు : కటాక్షపూర్‌లో..



భీమదేవరపల్లి : వంగర కైలాసక్షేత్రంలో..



శాయంపేటలో..



కమలాపూర్‌లో..



నడికూడ : నార్లపూర్‌లో..

పరకాల : పట్టణంలోని శివాలయాలు శివనామస్మరణలతో మారుమోగాయి. శ్రీకుంకుమేశ్వర దేవస్థానంతోపాటు గుడిమెట్ట, పురాతన శివాలయాల్లో రద్దీ నెలకొంది. శ్రీకుంకుమేశ్వర ఆలయంలో భక్తులు బారులు తీరడంతో ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, ధర్మకర్తలు అవసరమైన చర్యలు చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకుడు కోమాళ్లపల్లి నాగభూషణం ఆధ్వర్యంలో శివకళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు చేసట్టారు.

దామెర : మండలంలోని ఊరుగొండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు వచ్చులూరు శరత్ శర్మ, శ్రవణ్ శర్మ అర్చన, అభిషేకాలు, నిర్వహించి దూపదీప నైవేద్యాలు, పూలు, పండ్లు సమర్పించారు. పరకాల రూరల్ సీఐ శ్రీనివాస రావు, దామెర ఎస్సై అనిల్‌కుమార్, విద్యుత్ ఏఈ గుర్రం రమేష్, సర్పంచ్ గోగుల సత్యనారాణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనాగేంద్ర స్వామి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఓగ్లాపూర్, ల్యాదెళ్ల, ముస్త్యాలపల్లి గ్రామాల్లోని శివాలయాల్లో పూజలు నిర్వహించడంతో పాటు ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ఎల్కతుర్తి : మండలంలోని సూరారంశివారులోని సింగరాయ విశ్వేశ్వరాలయంలో శివకళ్యాణం వైభవంగా జరిగింది. ఆలయ ఆవరణలో గణేష్ సిద్ధాంతి వేద మంత్రోచ్చరణముల మధ్య శివపార్వతుల కళ్యాణం జరిపించారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు ఆ ఆది దంపతులకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామి శివాలయం, దామెర, గోపాల్‌పూర్ శివాలయం, కేశవాపూర్‌లోని రామాలయంలో సైతం శివ కళ్యాణం నిర్వహించారు.

ధర్మసాగర్ : మండలంలోని ముప్పారం శివారులోని శ్రీముఖ్యనాథస్వామి ఆలయంలో తొలిసారిగా కోడెను కట్టే సాంప్రదాయం మొదలు పెట్టారు. ఎన్‌పిడిసిఎల్ డైరెక్టర్ పిన్నింటి మహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పిట్టల శ్రీలత సత్యనారాయణ లు ముఖ్య అతిదులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

వేలేరు మండలంలోని..

మల్లికుదుర్ల గ్రామ శివారులోని శ్రీ గట్టు మల్లికార్జునస్వామి ఆలయంలో, వేలేరులోని శ్రీ రుద్రరామేశ్వరాలయంలో, కమ్మరిపేటలోని కోటి లింగాల ఆలయంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. గట్టు మల్లికార్జునస్వామి ఆలయంలో కళ్యాణానికి మల్లికుదుర్ల గ్రామ సర్పంచ్ గోదల రాజిరెడ్డి దంపతులు హాజరై స్వామి వారికి తలంబ్రాలు,పట్టు వస్త్రాలు సమర్పించారు. మల్లికుదుర్లలో ఆలయ చైర్మన్ పేరబోయిన రవి, ఎంపీటీసీ బాల్నె వెంకటేశ్వర్లు,వేలేరులో సర్పంచ్ కాయిత మాదవరెడ్డి, ఉప సర్పంచ్ సద్దాంహుస్సేన్ పూజలు చేశారు.

శాయంపేట : మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లో బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగ, జలాభిషేక శివలింగ దివ్య దర్శన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్సై వీరభద్రరావు హాజరై ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నడికూడ : మండలంలోని రాయపర్తి, నార్లపూర్ గ్రామాల్లోని శివాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. నార్లాపూర్‌లో నడికూడ ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, ప్రత్యేక పూజలు చేశారు.ఎ˜ండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో సర్పంచ్ ఊర రవీందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దురిశెట్టి చందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలోని పంచకూట శివాలయం, కటాక్షపూర్‌లోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో, పెద్దాపూర్ మినీ రామప్ప ఆలయాల్లో వేడుకలు నిర్వహించారు. కటాక్షపూర్ ఆలయంలో ఎంపీపీ మార్క సుమలత, సర్పంచ్ మచ్చిక యాదగిరి ప్రత్యేక పూజలు చేశారు.

కమలాపూర్ : కమలాపూర్, ఉప్పల్, శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి, అంబాల, కానిపర్తి, శంభునిపల్లి, వంగపల్లి, మర్రిపల్లిగూడెం తదితర మండలంలోని అన్ని గ్రామాల్లో మహా శివరాత్రి వేడుకలు నిర్వహించారు. కమలాపూర్, అంబాల, మాదన్నపేట, గూనిపర్తి, మర్రిపల్లిగూడెం తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ బల్మూరి వెంకట్ వేర్వేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు.

నంది అవార్డు గ్రహీతకు సన్మానం



సుమన్‌ను సన్మానిస్తున్న నాయకులు

ధర్మసాగర్ : మండల కేంద్రానికి చెందిన కళాకారుడు నక్క సుమన్ ఇటీవల నంది అవార్డు అందుకోగా హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంద కుమార్, ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాట్లాడారు. సుమన్‌కు అవార్డు రావడం చాలా పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం సుమన్ ఆటపాటలతో ప్రజలను చైతన్యవంతం చేశారని తెలిపారు. కళాకారులు ఎస్సీ వర్గీకరణ, జాతి బలోపేతానికి చైతన్యయుత కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మాదిగ కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు గంగారపు శ్రీనివాస్, గడ్డల సుకుమార్, జన్ను ధినేశ్, బొడ్డు శాంతి సాగర్, కొట్టె కళ్యాణ్, జెరిపోతుల సారంగపాణి, చిలుక రాజు, శనిగరపు రవీందర్, ప్రసాద్ పాల్గొన్నారు.


బాలుడి విక్రయంపై అధికారుల విచారణ



విచారిస్తున్న ఐసీపీఎస్ అధికారులు

భీమదేవరపల్లి : మండలంలోని కొత్తకొండ గ్రామానికి చెందిన అబ్బరబోయిన స్రవంతి ఆరేళ్ల కొడుకు సాంబరాజును విక్రయించినట్లు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనిత, ఐసీపీఎస్ అధికారులు శృతి, రమేష్ తదితరులు గ్రామానికి శనివారం చేరుకుని విచారణ చేపట్టారు. స్రవంతి భర్త ఐదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా కొడుకు సాంబరాజుతో కలిసి తల్లిగారి గ్రామమైన మండలంలోని కొత్తకొండలో జీవనం సాగిస్తున్నట్టు విచారణలో తేలింది. కాగా స్రవంతి అనారోగ్య బారిన పడడంతో కొడుకును పోషించడంలో ఇబ్బందులు ఎదురౌతుండడంతో బంధువుల ద్వారా సంతానం లేని కరీంనగర్ జిల్లా సైదపూర్ మండలం పెర్కపల్లికి చెందిన పోతరాజు రాజమౌళికి మూడు నెలల క్రితం నోటరీ ద్వారా దత్తత ఇచ్చినట్టు స్రవంతి తెలిపింది. కొడుకును విక్రయించారంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని, కొడుకును సాకే పరిస్థితి లేకపోవడంతో దత్తత ఇచ్చినట్లు స్రవంతి చెప్పింది. సోషల్ మీడియాలో వైరల్ అయ్యిన దాంట్లో వాస్తవం లేదని, కొడుకును దత్తత ఇచ్చిందంటూ బీఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు చెప్యాల ప్రభాకర్, ఉప్పుల కుమార్, లక్ష్మణ్‌నాయక్ అధికారులకు వివరించారు.

ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రశాంత్

కాశిబుగ్గ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అధ్యక్షతన ఏసిరెడ్డినగర్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ విద్యా సంస్థల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రైవేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతున్నాయని అన్నారు. విద్యార్థి లోకమంతా ఏకమై పోరాటాలు చేయాలని సూచించారు. అనంతరం, ఎస్ఎఫ్ఐ కరీమాబాద్ ఏరియా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంచనగిరి సాయిరాం, కార్యదర్శిగా రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు.

నిరుద్యోగులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ, ఉపాధి

హన్మకొండ : నిరుద్యోగులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిట్టిమల్ల కుషాల్ భరత్, శ్రీకృష్ణ తెలిపారు. హనుమకొండ సుబేదారిలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్, అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణను శనివారం వారు ప్రారంభించి మాట్లాడారు. శ్రీకృష్ణ డ్రైవింగ్ స్కూల్ సహకారంతో కారు డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడంతో పాటు లైసెన్స్ ఇప్పిస్తామని వివరించారు. తాము చేపట్టిన ఈ కార్యానికి అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలచంద్ర సంపూర్ణ సహకారం అందిస్తున్నారని చెప్పారు. మరిన్ని వివరాలకు 93907 54965 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువు

ఎల్కతుర్తి : ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్రె లక్ష్మణ్ విమర్శించారు. మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి రాములు అధ్యక్షతన శనివారం నిర్వహించిన గ్రామ శాఖ సమావేశానికి లక్ష్మణ్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టారు. పేదలకు ఇళ్ల స్థలాలు, అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితులకు భూపంపిణీ, కేజీ టు పీజీ ఉచిత విద్య, తదితర వాగ్దానాలు చేసి అమలును విస్మరించడం ప్రభుత్వ మోసపూరిత విధానానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండే ఇప్పటికైనా ఎన్నికల నాటి హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సూర మొగిళి, సహాయ కార్యదర్శులుగా కర్రె రాజు, జూపాక రవీందర్, సభ్యులుగా 18 మంది ఎన్నికయ్యారు.

ఆరె సంక్షేమ సంఘం కమిటీ రద్దు

హసన్‌పర్తి: ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీని రద్దు చేస్తున్నట్లు స్టీరింగ్ కమిటీ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు వెల్లడించారు. భీమారంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2008లో చెట్టుపల్లి శివాజీని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఈనెల 24న నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు చెప్పారు. సమావేశంలో సంఘం నాయకులు శ్రీనివాస్, అంజయ్య, మోహన్‌రావు, శ్రీధర్, రవీందర్ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

మడికొండ: పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఒకరిని అరెస్ట్ చేసి సెల్‌ఫోన్‌తో పాటు రూ.3,140 నగదును స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. మడికొండ శివారులో పేకాడుతున్నట్లు సమాచారం మేరకు పోలీసులు దాడి చేయగా పసునూరి సతీష్‌ను అదుపులోకి తీసుకున్నారు. వస్కుల కుమారస్వామి, దోమ నరేష్, జన్ను సాంబరాజు పరీరైనట్లు పోలీసులు తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, లవన్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

అతివేగం.. నలుగురికి గాయాలు

హసన్‌పర్తి: అతివేగం, అజాగ్రత్తగా నడపడంతో బోల్తాపడిన లారీని కారు ఢీకొట్టిన సంఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. హనుమకొండ–ఎల్కతుర్తి మార్గమధ్యలోని అన్నాసాగరం వద్ద శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ తెలిపారు. హనుమకొండ జులైవాడకు చెందిన ఎండీ.జాన్ మహ్మద్, సైదాబేగం, ఎండీ.ఇసాక్.. కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్‌లోని ఓ శుభకార్యానికి వెళ్లారు. శనివారం తెల్లవారుజామున తిరుగు ప్రయాణమయ్యారు. అయితే అన్నాసాగరం సమీపంలో ఓ లారీ బోల్తాపడి ఉండడాన్ని గమనించకుండా డ్రైవర్ ఖలీల్ పాషా అతివేగంగా కారు నడిపి లారీని ఢీకొట్టాడు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు.

భ్రమరాంబిక మల్లికార్జునుల కల్యాణం



మంగళసూత్రాలను చూపెడుతున్న అర్చకుడు



పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే రమేశ్

ఐనవోలు : భ్రమరాంభిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం శనివారం రాత్రి శోభాయమానంగా జరిగింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్–కవిత కుమారి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. తొలుత ఆలయంలో ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ మాడ వీదుల గుండా భక్తుల కోలాటాలు, భజనలతో నంది వాహనంపై ప్రదక్షిణ చేసి కల్యాణ వేదిక వద్దకు దేవేరులు చేరుకున్నారు. నల్గొండ వేద పాఠశాలకు చెందిన ఊటూరి అభిలాష శర్మ బృందం ఆధ్వర్యంలో శైవాగమోక్తంగా కల్యాణ క్రతువు నేత్రపర్వంగా నిర్వహించారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు శ్రీనివాస్, మధుకర్ శర్మ, వేద పారాయణదారు గట్టు పురుషోత్తమ శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, నరేష్ శర్మ సహకారం అందించారు. అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో అష్టోత్తర శత కలశలచే విశేష మహా అభిషేకం నిర్వహించారు.

70 మంది పోలీసులతో బందోబస్తు

డీసీపీ పుల్లా కరుణాకర్ ఆధ్వర్యంలో 70 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. తోపులాటలు జరుగకుండా పోలీసులు ఏర్పాట్లు చేశారు. సుమారు 50 వేల మంది భక్తులు హాజరైనట్టు ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. కల్యాణంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు–మధుమతి దంపతులు, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, సర్పంచ్ జన్ను కుమారస్వామి, మునిగాల సంపత్ సరిత తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణే 'సఖి' లక్ష్యం



కళాజాత బృందంతో సఖి సెంటర్ నిర్వాహకులు

ఐనవోలు : మహిళల, బాలికల రక్షణే 'సఖి' వన్‌స్టాప్ సెంటర్ లక్ష్యమని ఆ సంస్థ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ వినీల తెలిపారు. మండల కేంద్రంలోని మల్లికార్జునస్వామి ఆలయ ఆవరణలో హనుమకొండ సఖి సెంటర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహనా సదస్సులో శ్రీదేవి, వినీల మాట్లాడారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి వన్‌స్టాప్ సెంటర్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మహిళలు చట్టాలను వినియోగించుకోవాల్సిన తీరుపై వివరించారు. సఖి సెంటర్‌లో బాధితులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతోపాటు వరకట్న, లైంగిక వేధింపులు, గర్భవిచ్ఛిత్తి, తదితర అంశాలకు పరిష్కారాలు లభిస్తాయని చెప్పారు. బాధిత మహిళలు, బాలికలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా సఖి కేంద్రం పని చేస్తుందని తెలిపారు. కౌన్సిలింగ్ చేయడంతోపాటు న్యాయ, పోలీస్, వైద్య, తాత్కాలిక వసతి సహాయం లభిస్తాయని వివరించారు. సమస్యల్లో ఉన్న మహిళలు, బాలికలు సఖి సేవలను వినియోగించుకోవాలని కోరారు. బాధిత మహిళలు, బాలికలు 0870–245112 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 181కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఎం, పోలీస్, కళాజాత, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



కమలాపూర్ : మాట్లాడుతున్న రావు పద్మ



శాయంపేట : మాట్లాడుతున్న మొగిలి

కమలాపూర్ : ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ విఫలమైనట్టు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ తెలిపారు. మండలంలోని భీంపల్లిలో నిర్వహించిన శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎనిమిదిరేళ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పూర్తిగా మోసగించిందని విమర్శించారు. సీఎం కేసీఆర్ కుటుంబం కోసం మాత్రమే పని చేస్తున్నట్టు తెలిపారు. రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని సీఎం కేసీఆర్ పచ్చి అబద్ధాలు చెప్తున్నాడని ధ్వజమెత్తారు. రూ.లక్ష రుణమాఫీ చేయకుండా మోసం చేస్తున్నారని, తెలంగాణలో ఒక్క రైతులనే కాకుండా యువకులను, సబ్బండ వర్గాలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను కాపాడుకుంటూనే అనేక సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తోందన్నారు. దేశ ప్రజలందరికి ఉచితంగా కరోనా టీకాలు వేయించిన ఘనత మోదీదని, కరోనా కాలం నుంచి నిరుపేదలకు 5 కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నారని, ఆయుష్మాన్ భారత్ కింద వైద్యం కోసం ప్రతి కుటుంబానికి రూ.5 లక్షలు ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, శక్తి కేంద్రం ఇన్‌చార్జీ భూపతి ప్రవీణ్, 66వ డివిజన్ కార్పొరేటర్, కమలాపూర్ మండల సంస్థాగత ఇన్‌చార్జీ గురుమూర్తి శివకుమార్ పాల్గొన్నారు.

'కేంద్రం' నిధులతోనే అభివృద్ధి

శాయంపేట : కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి తెలిపారు. మండల కేంద్రంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జి నరహరిశెట్టి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి మొగిలి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించి మోసపూరిత పాలన సాగిస్తోందని విమర్శించారు. సమావేశంలో బూత్ కమిటీ అధ్యక్షుడు మేకల సుమన్, నాయకులు గంగుల రమణారెడ్డి, ఉప్పు రాజు, మురళీ, రవి, రాజేశ్‌రెడ్డి, నవీన్, చంద్రమౌళి, రాజశేఖర్, శ్రీను, సుధాకర్, సురేందర్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

బిళ్లలాట ఆడుతున్న ముగ్గురి అరెస్టు

ఐనవోలు : బిళ్లలాట ఆడుతున్న ముగ్గురిని ఐనవోలు పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై వెంకన్న కథనం ప్రకారం.. ఆలయ ప్రాంగణంలో అనుమతులు లేకుండా బిళ్లలాట ఆడుతున్న పస్తం రాజు, మొలుగూరి పారిజాతం, పల్లకొండ చంద్రశేఖర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి మూడు బిళ్లలు, రూ.5,140 నగదు స్వాదీనం చేసుకున్నారు. ముగ్గురిపైనా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. ఆలయాల ఆవరణలో బిళ్లలాట ఆడడం చట్టరీత్యా నేరమని ఎస్సై స్పష్టం చేశారు.

ఉన్మాద దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

ఖిలా వరంగల్ : ఉన్మాద దాడులకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని న్యూడెమొక్రసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకురాలు బి.రమాదేవి పిలుపునిచ్చారు. సంఘ సంస్కర్త, ఉద్యమ నాయకుడు భాగ్యరెడ్డి వర్మ 86వ వర్ధంతిని తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద రాచర్ల బాలరాజు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. భాగ్యరెడ్డి జీవిత చరిత్రను టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్, సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి వివరించారు.